క్లుప్తంగా

ఘనంగా వీడ్కోలు సమావేశం



వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న విద్యార్థులు

నల్లగొండ : పట్టణంలోని గాంధీనగర్‌లో గల స్రవంతి హైస్కూల్‌లో గురువారం పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆలయ బ్రహ్మోత్సవాలు



రుద్రహోమంలో పాల్గొన్న భక్తులు

మర్రిగూడ : మండల కేంద్రంలోని శ్రీభవాని రామలింగేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. గురువారం ఆలయ అర్చకులు లోక వెంకటశర్మ, సాయినాథ్‌ల ఆధ్వర్యంలో ఆలయంలో రుద్ర హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చెరుకు శ్రీరామ్‌గౌడ్ దంపతులు భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

శివరామక్షేత్రాలయంలో అన్నదానం



శివరామక్షేత్రాలయం వద్ద అన్నదానం చేస్తున్న శ్రీనివాసులు దంపతులు

మునుగోడు : మండల కేంద్రంలోని శివరామక్షేత్రాలయం వద్ద గురువారం పట్టణానికి చెందిన కాంగ్రెస్ మండల నాయకుడు ముచ్చపోతుల శ్రీనివాసులు గీతా దంపతులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుడు పాల్వాయి చెన్నారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, పాలకూరి నర్సింహగౌడ్, సింగం క్రిష్ణయ్య, మిర్యాల వెంకన్న, ఆరేళ్ల సైదులు, యువకులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ గెలుపు ఖాయం



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర మాజీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి

తిప్పర్తి : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్‌టీయూ టీఎస్ విజయం ఖాయమని ఆ సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు పేరి వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఫణికుమార్‌తో కలిసి ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో సంఘం ముందుంటుందన్నారు. అత్యధిక మెజార్టీతో శ్రీపాల్‌రెడ్డి విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో సంఘం మండల అధ్యక్షుడు నామిరెడ్డి మహేందర్‌రెడ్డి ఉన్నారు.

మిర్యాలగూడకు నేడు సినీ నటుడు సుమన్ రాక

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో శుక్రవారం నిర్వహించే కరాటే బెల్ట్ సర్టిఫికెట్ల ప్రదానోత్సవానికి ప్రముఖ సినీ నటుడు, షోటోఖాన్ కరాటే అకాడమి ఆఫ్ ఇండియా చైర్మన్ సుమన్ హాజరుకానున్నట్లు, ఆ అకాడమి మాస్టర్ బూడిద సైదులు, బాణావత్ రామకృష్ణానాయక్ గురువారం తెలిపారు.

మహిళపై వ్యక్తి దాడి

దేవరకొండ : వారం రోజుల క్రితం దేవరకొండ పట్టణ శివారులోని తాటికోల్ రోడ్డులో ఓ మహిళపై గుర్తు తెలియని వ్యక్తి దాడికి పాల్పడి గాయపర్చిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానిక పోలీసులు తెలిపిన ప్రకారం నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టు ప్రాంతంలో భిక్షాటన చేస్తూ ఓ మహిళ జీవనం కొనసాగిస్తుంది. ఈ క్రమంలో గత శుక్రవారం సాయంత్రం దేవరకొండకు ఆమెతో పాటు వచ్చిన ఒక వ్యక్తి పట్టణ శివారు ప్రాంతంలోని క్రీడా స్టేడియం వద్ద ఘర్షణ పడి ఆమెపై దాడి చేశాడు. శనివారం ఉదయం ఇది గమనించిన స్టేడియం వాచ్‌మెన్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకొని గాయపడిన మహిళను దేవరకొండ ఆస్పత్రికి తరలించి వైద్యం అందించారు. ఈ మేరకు కేసు విచారణ చేపట్టినట్లు సీఐ పేర్కొన్నారు.

ఆశాజనకంగా యాసంగి సాగు

- 36వేల ఎకరాల్లో రికార్డు స్థాయిలో వరిసాగు చేసిన కనగల్ మండల రైతులు
- 20రోజుల్లో ప్రారంభంకానున్న వరికోతలు



తిమ్మన్నగూడెంలో సాగవుతున్న వరి



పగిడిమర్రిలో తెగుళ్ల నివారణకు రసాయనాలు పిచికారీ చేస్తున్న రైతు

కనగల్ : మండలంలో చేపట్టిన యాసంగి వరిసాగు ఆశాజనకంగా ఉంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి మండల రైతులు రికార్డు స్థాయి విస్తీర్ణంలో అంచనాలకు మించి సాగుచేశారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో సాధారణ వర్షపాతం నమోదైనా పంటలకు మాత్రం డోకలేకుండా పోయింది. ఇతర ప్రాంతాల్లో నీటి కొరతతో ఇప్పటికే వరిపంటలు ఎండిపోయినా మండలంలో మాత్రం ఇంత వరకు ఆ పరిస్థితి కనిపించడంలేదు. అదే విధంగా అధికారులు అవసరాన్ని బట్టి ఎరువులు అందుబాటులో ఉంచడంతో అదునుపై పంటలకు వేశారు.

11కిలోమీటర్లు ఏఎమ్మార్పీ ప్రధాన కాల్వ..

మండలంలోని పలు గ్రామాల మీదుగా ఏఎమ్మార్పీ ప్రధాన కాలువ 11కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. దీంతో వరిపంటకు ఈ సారి నీరు పుష్కలంగా అందుతుందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. క్రమం తప్పకుండా కాల్వల ద్వారా నీరు వస్తుండడంతో పంట ఆశాజనంగా ఉందని రైతులు అంటున్నారు. కాల్వనీరు సక్రమంగా వస్తుండడంతో ఈ సారి రైతులందరూ యాసంగి సీజన్‌లో వరిసాగుకే మొగ్గుచూపారు.

తెగుళ్ల నివారణకు ప్రత్యేక చర్యలు..

ఈ సారి యాసంగిలో వరిపంటకు తెగుళ్లు సోకకుండా వ్యవసాయాధికారులు క్షేత్రసస్థాయిలో పర్యటిస్తూ పలు సూచనలు చేశారు. దీంతో రైతులు అదునుగా పంటకు సరిపడా ఎరువులు వేయడంతో తెగుళ్ల బారినపడకుండా వరిసాగు ఆశాజనకంగా ఉందని అంటున్నారు.

9లక్షల క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం..

మండల వాసులకు వరే ప్రధాన పంట. గతేడాది 28వేల ఎకరాల్లో వరిపంటను సాగుచేయగా, ఈ సారి 36వేల ఎకరాల్లో సాగు చేపట్టినట్లు వ్యవసాయాధికారులు వెల్లడించారు. గతేడాది కంటే ఈసారి 8వేల ఎకరాల్లో అదనంగా సాగు చేసినట్లు, దీంతో దాదాపు 9లక్షల క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. గతేడాది ఇదే యాసంగి సీజన్‌లో భూగర్భజలాలు అడుగంటి బోరర్లు, బావుల్లో నీరు లేక 5వేల ఎకరాల్లో వరిపంట ఎండిపోయింది. ఈ సారి మాత్రం ఆ పరిస్థితి లేకపోవడంతో రైతన్నలు దిగుబడిపై ఆశలు పెట్టుకున్నారు. జిల్లాలోనే అత్యధికంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను కనగల్ మండలంలో ఏర్పాటు చేస్తారు. మండల వ్యాప్తంగా 50వేల ఎకరాల విస్తీర్ణం ఉండగా ఇందులో వరిసాగు 36వేలు, పత్తి 8వేలు, మిగతా 6వేల ఎకరాల్లో పండ్ల తోటలు, ఇతర రకాల పంటలను రైతులు సాగుచేస్తున్నారు.

20రోజుల్లో కోతలు ప్రారంభిస్తాం



ఈసారి యాసంగి వరిపంట చాలా ఆశాజనకంగా ఉంది. ఏఎమ్మార్పీ ప్రధాన కాలువ ద్వారా నీరు క్రమం తప్పకుండా రావడంతో నీటి సమస్య ఏమాత్రం లేదు. దీనికి తోడు తెగుళ్లు సోకకుండా ముందస్తు పిచికారీ చేయడంతో తెగుళ్లు కూడా రాలేదు. ముందు రోజుల్లో కూడా వాతావరణం ఈ విధంగానే సహకరిస్తే 20రోజుల్లో కోతలు ప్రారంభిస్తాం. ఎకరాకు 6క్వింటాళ్లకు పైగా దిగుబడి రానుంది. – గోలి జగాల్‌రెడ్డి, రైతు, పగిడిమర్రి

రికార్డు స్థాయిలో వరిసాగు



మండలంలో రైతులు ఈ యాసంగి సాగులో 36వేల ఎకరాల్లో వరిసాగు చేపట్టారు. దీంతో 9లక్షల క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉంది. ఈసారి రికార్డు స్థాయిలో సాగుచేశారు. మండలంలోని చాలా గ్రామాల్లో వరిసాగును క్షేత్రస్థాయిలో పరిశీలించాం. వరిని ఆశించే తెగుళ్లపై రైతులకు పలుమార్లు అవగాహన కల్పించాం. మండలంలో ఇప్పటి వరకు నీటి కొరతతో వరి పొలాలు ఎండిపోయిన దాఖలాలు లేవు. – బెజవాడ అమరేందర్‌గౌడ్, ఏఓ, కనగల్

క్రీడలతో మానసిక ప్రశాంతత



క్రీడలు ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నల్లగొండ : క్రీడలతో మానసిక ప్రశాంతతతో పాటు శారీరక దారుఢ్యం కలుగుతుందని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని 19వవార్డు శ్రీనగర్‌కాలనీలో క్రికెట్ పోటీలను ప్రారంభించారు. అనంతరం విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో రఘు, వినయ్, వెంకన్న, శ్రవణ్, చారి, మారగోని గణేష్, కొంగరి సైదులు, కొప్పు శ్రీకాంత్, యాటల వెంకన్న, మేడి నరసింహ, పెద్దులు, గిరి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలుపు ఖాయం



మాట్లాడుతున్న గంగిడి మనోహర్‌రెడ్డి

మర్రిగూడ : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలుపొందడం ఖాయమని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలోని హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ కేంద్రాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. ఎస్‌ఎల్‌బీసీలో 8మంది ప్రమాదానికి గురికావడం నల్లగొండ జిల్లా మంత్రులే కారణమని ఆరోపించారు. రానున్న ఏ ఎన్నికల్లోనైనా బీజేపీ గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఆయన వెంట రాష్ట్ర నాయకుడు నారోజు కుమారస్వామి, బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్, మండల అధ్యక్షుడు పాత్లావత్ రాజేందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

స్వపరిపాలన దినోత్సవం



వేడుకలో పాల్గొన్న ఉపాధ్యాయిలు, విద్యార్థులు

మర్రిగూడ : మండలంలోని సరంపేట ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పలువురు విద్యార్థులు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల పాత్రలు పోషించి అలరించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు పాఠశాల హెచ్‌ఎం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బి.శంకర్, ఉపాధ్యాయులు పుల్లయ్య, రమేష్, అశోక్, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ మార్కెట్ విధానాన్ని వ్యతిరేకించాలి



సమావేశంలో మాట్లాడుతున్న పశ్య పద్మ

నల్లగొండ టౌన్ : జాతీయ మార్కెట్ విధానాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మాణం చేయాలని తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. మిర్చి, టమాటకు మద్దతు ధర పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రుణమాఫీ, రైతు భరోసా పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ.. సీజన్‌లో అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచాలన్నారు. వ్యాపారులు కృత్రిమ కొరత చేయకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉజ్జిని యాదగిరిరావు మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ మోహినోద్దీన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి గురిజ రామచంద్రయ్య, వర్కింగ్ కమిటీ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షుడు దేప సుదర్శన్‌రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి జిల్లా కనకయ్య, కోశాధికారి శ్రేఖర్, జిల్లా కమిటీ సభ్యులు దోటి పాండరి, తీగల మల్లారెడ్డి, పల్లా రంగారెడ్డి, బండమీది వెంకన్న, యాదయ్య, పాడు, శేఖర్‌రెడ్డి, పద్మ, అంజన్‌రావు, శ్రీశైలం, మాధవరెడ్డి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్



నల్లగొండ : సెయింట్ ఆల్ఫోన్సెస్ పాఠశాలలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న ఉపాధ్యాయులు



నకిరేకల్ : ఓటు వేసి సిరా చూపుతున్న మహిళలు

మునుగోడు : నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో మొత్తం 58మంది ఓటర్లు ఉండగా 57మంది ఓట్లు వేశారు. పోలింగ్ కేంద్రాన్ని తహసీల్దార్ ఎం. నరేందర్, చండూరు సీఐ వెంకటయ్య, ఎస్ఐ రవి పర్యవేక్షించారు.

నకిరేకల్‌లో 97శాతం పోలింగ్

నకిరేకల్ : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పట్టణంలో గురువారం ప్రశాంతంగా జరిగాయి. స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో మండలంలో మొత్తం 202మంది ఓటర్లకు గాను 197మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.

కేతేపల్లి 94.33శాతం..

కేతేపల్లి : మండలంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కేంద్రంలో 53మంది ఉపాధ్యాయులకు గాను 50మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

కట్టంగూర్‌లో వందశాతం..

కట్టంగూర్ : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం మండలంలో ప్రశాంతంగా జరిగాయి. మండలంలో మొత్తం 68మందికి గాను 68మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తహసీల్దార్ గుగులోతు ప్రసాద్ తెలిపారు.

చిట్యాలలో 98.05శాతం..

చిట్యాల : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండలంలో ఓటు హక్కు ఉన్న 103మంది ఉపాధ్యాయులకుగాను 101మంది తమ ఓటు హక్కును గురువారం వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాన్ని తహసీల్దార్ క్రిష్ణనాయక్, నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి సందర్శించారు.

నాంపల్లి : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ సందర్భంగా పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మండలంలో 33మంది ఉపాధ్యాయులకు గాను 33మంది గురువారం తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కేంద్రాన్ని చండూర్ ఆర్డీఓ శ్రీదేవి పర్యవేక్షించారు.

మర్రిగూడ : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ గురువారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. మండలంలో మొత్తం 67మంది ఓటర్లకుగాను 66మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటింగ్ సరళిని చండూరు ఆర్డీఓ శ్రీదేవి, తహసీల్దార్ బక్క శ్రీనివాసులు పరిశీలించారు.

పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన డీఎస్పీ

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని డీఎస్పీ శివరాంరెడ్డి, తహసీల్దార్ వెంకటేశ్వర్‌రావు గురువారం సందర్శించారు. ఈ కేంద్రంలో మొత్తం 63మందికి గాను 58మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు పోలింగ్ ఆఫీసర్ విజయ్‌కుమార్ తెలిపారు.

శాలిగౌరారంలో 92.30 శాతం..

శాలిగౌరారం : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది. మండలంలో 65మంది ఓటర్లు ఉండగా 60మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.

ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

చండూరు : చండూరు, గట్టుప్పల్ మండలాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. గట్టుప్పల్ మండలంలో మొత్తం ఓట్లు 21 ఉండగా పోలైన ఓట్లు 21, చండూరు మండలంలో 68 ఓట్లకుగాను 67ఓట్లు పోలయ్యాయి. ఎన్నికలను ఆర్డీఓ శ్రీదేవి పర్యవేక్షించారు. ఆమె వెంట తహసీల్దార్లు దశరథ, రాములు ఉన్నారు.



నార్కట్‌పల్లిలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ, తహసీల్దార్



శాలిగౌరారం పోలింగ్ కేంద్రం వద్ద పోలీసుల బందోబస్తు

కనుల పండువగా శివపార్వతుల కల్యాణం



కనగల్ : తాళిబొట్టు చూపుతున్న అర్చకుడు, కల్యాణంలో పాల్గొన్న భక్తులు

నకిరేకల్ : పట్టణంలోని శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయంలో గురువారం తెల్లవారుజామున స్వామి వారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ఉప్పల రమేష్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మాజీ చైర్మన్‌లు కొండ జానయ్యగౌడ్, వీరవెల్లి రఘునాథ్, ధర్మకర్తలు కందాల ప్రవీణరత్నారెడ్డి, కొండ వెంకన్నగౌడ్, బొప్పని యాదగిరి, చెన్న చంద్రశేఖర్, గీత, సత్యసాయి మందిర ప్రతినిధులు కోటగిరి శ్రీనివాస్, మంచుకొండ సోమయ్య, కొత్తూరు వెంకటేశ్వర్లు, గర్రె శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బండి పార్వతిరామలింగేశ్వరస్వామి కల్యాణం

కనగల్ : మండల కేంద్రంలోని శ్రీపార్వతి బండి రామలింగేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి కల్యాణం గురువారం కనుల పండువగా నిర్వహించారు. ఉదయం స్వామివారి ఎదుర్కోళ్ల అనంతరం ప్రధాన అర్చకుడు పి.శంకర శర్మ ఆధ్వర్యంలో కల్యాణోత్సవం జరిపారు. కల్యాణం అనంతరం ఒడి బియ్యం, కట్న కానుకలు సమర్పించారు. కాగా మాజీ జెడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్‌లలిత, నర్సింగ్ సునీత కృష్ణయ్యగౌడ్, సైదాచారి దంపతులు కల్యాణ వేదికపై కూర్చొని పుస్తే, మెట్టెలు తలంబ్రాలను సమర్పించారు. గ్రామపెద్దలు డాక్టర్ అక్కినేపల్లి శ్రీనివాసరావు, తిరుమల్‌నాథ్ పట్టువస్త్రాలు అందజేశారు. అనంతరం 15వందల మంది భక్తులకు ఏటెల్లి సైదులు ధనమ్మ దంపతులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో కనగల్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నర్సింగ్ లక్ష్మయ్యగౌడ్, మాజీ సర్పంచులు చిట్ల లింగయ్యగౌడ్, వేముల పుష్పలత నరహరి, గోగు యాదయ్య, నాయకులు నర్సింగ్ మురళీధర్‌గౌడ్ రాధిక, బెజవాడ శ్రీహరి సువర్ణ, వట్టె శంకర్, మట్టపల్లి వెంకన్న, నక్కల రమేష్, అశోక్, అప్పల జానయ్యగౌడ్, శ్రీదేవి, నర్సింగ్ జానయ్య, రాజ్యం, తదితరులు ఉన్నారు.

కట్టంగూర్ : మహాశివరాత్రిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శివాంజనేయ స్వామి దేవాలయంలో బుధవారం అర్ధరాత్రి శివపార్వతుల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. పూజారులు నర్సింహచారి, బ్రహ్మం, పెండ్యాల శివప్రసాద్, విక్రమాచారి ఆధ్వర్యంలో కల్యాణాన్ని చేపట్టారు. ఈ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్ని కల్యాణాన్ని తిలకించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ యర్కల శ్రీనివాస్, కమిటీ సభ్యులు చెరుకు లక్ష్మయ్య, పి.యాదగిరి, ఆర్.ఉపేందర్, శ్రీదేవి, మురళి, శివప్రసాద్, సతీష్ ఉన్నారు.

కేతేపల్లి : మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని వివిధ గ్రామాలలో గురువారం శివపార్వతుల కల్యాణోత్సవాన్ని వైభవంగా జరిపారు. మండలంలోని ఇనుపాములలో గల పచ్చలపార్వతి సోమేశ్వరస్వామి దేవాలయం, భీమారం, కేతేపల్లిలోని శంభులింగేశ్వరస్వామి దేవాలయం, గుడివాడలోని రాజరాజేశ్వరి ఆలయంలో కల్యాణాన్ని కనుల పండవగా నిర్వహించారు. ఇనుపాములలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు పాల్గొన్ని అమ్మవారి తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించారు. వేడుకల్లో నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ గుత్త మంజులమాధవరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కె.శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ తిరుగుడు జితేందర్, ప్రతినిధులు అలుగుబెల్లి కేశవరెడ్డి, అలుగుబెల్లి జోగిరెడ్డి, పగడాల గంగయ్య, చందా సైదులు, ఎస్.జేజయ్య, బొజ్జ సుందర్, బత్తుల సంజీవరెడ్డి, జాల మాధవి, రాము పాల్గొన్నారు.

శాలిగౌరారం : మండలంలోని శివాలయాలలో పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవాలు బుధవారం అర్ధరాత్రి కనుల పండువగా జరిగాయి. కల్యాణోత్సవాన్ని వీక్షించిందేకు ఆయా దేవాలయాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. మండలంలోని చిత్తలూరులో గల శ్రీశాంభవి శంభులింగేశ్వర దేవాలయం, వల్లాలలోని శ్రీపార్వతీ శంభులింగేశ్వర దేవాలయం, భైరవునిబండలోని శ్రీగంగాభవానీ సమేత శ్రీఉమామహేశ్వర దేవాలయం, ఆకారంలోని చారిత్రాత్మక శివాలయంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో గల శివాలయాల్లో స్వామివార్లకు కల్యాణం నిర్వహించారు. గురువారం ఉదయం వల్లాలలో దేవతామూర్తుల ఊరేగింపు చేపట్టగా, చిత్తలూరులో రాత్రి అత్యంత నిర్వహించారు. చిత్తలూరులో 3వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



శాలిగౌరారం : వల్లాలలో పార్వతీపరమేశ్వరుల కల్యాణోత్సవంలో వేదపండితులు, భక్తులు



కేతేపల్లి : ఇనుపాములో శివపార్వతుల కల్యాణంలో స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న వేముల వీరేశం దంపతులు



కట్టంగూర్ : శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న పూజారులు



నకిరేకల్ : రామలింగేశ్వరస్వామి దేవాలయంలో తాళిబొట్టు చూపుతున్న అర్చకుడు



నల్లగొండ : పానగల్ ఛాయా సోమేశ్వర ఆలయం ప్రాంగణంలో పార్వతీపరమేశ్వరుల ఊరేగింపు

ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ప్రమాదం

మునుగోడు : కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య దోరణితోనే ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం జరిగిందని, దానికి పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండా శ్రీశైలం ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో జరిగిన మండల రైతు సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రమాదం చోటుచేసుకొని ఐదు రోజులు గడిచినా నేటికి టన్నెల్‌లో చిక్కుకున కార్మికుల ఆచూకీ దొరక్కపోవడం విచారకరమన్నారు. సమావేశంలో సంఘం జిల్లా కమిటీ సభ్యుడు సాగర్ల మలేష్, వేముల లింగస్వామి, మిర్యాల భరత్, వరికుప్పల ముత్యాలు, యాట యాదయ్య, దొండ వెంకన్న, యసరాని శ్రీను, కట్ట లింగస్వామి, పర్సగోని లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల కరపత్రాలు విడుదల



కరపత్రాలు విడుదల చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు

మునుగోడు : మండలంలోని కిష్టాపురం గ్రామంలో గల శ్రీశ్రీశ్రీవేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల కరపత్రాలను గురువారం ఆలయ కమిటీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు విడుదల చేశారు. మార్చి 4నుంచి 12వతేదీ వరకు ఆలయ ఉత్సవాలు జరగనున్నట్లు, ఈ సందర్భంగా 9న స్వామివారి కల్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, ఆలయ కమిటీ చైర్మన్ మునుకుంట్ల కృష్ణయ్య, గాలయ్య, యాదగిరి, భూమయ్య, శంకరయ్య, గోపాల్, రవి, వెంకన్న, నర్సింహ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.